


# నిజముగా

**దేవుని మహోన్నతమైన నామమునకు మహిమ కలుగును గాక !**

**మూలవాక్యము :** హెబ్రీ 11:1 - విశ్వాసమనునది నిరీక్షింపబడువాటియొక్క **నిజ స్వరూపమును**, అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునై యున్నది.

**మనిషి ఏది నిజమో ఏది అబద్దమో గ్రహించలేని పరిస్థితులకు వెళ్ళినాడు . మనము ఏదైనా ఒకటి కొనాలంటే అది నిజమైందా కాదా చూస్తాము (original or duplicate) . ఈ లోకములో ప్రతి దానికి నకిలీ దొరుకుతుంది .సాతాను నకిలి లను చేయడములో చాలా వేగవంతముగా పనిచేస్తున్నాడు .**

**ప్రస్తుతము మనము ప్రతి దానికి నకిలిలను చూడవచ్చు. వస్తువలకేమి ,పుస్తకాలకేమి, బట్టలకేమి , వాహనలకేమి ....................ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి దానికి . క్రైస్తవ సమాజములో అయితే నకిలీ బోధకులు ,నకిలీ విశ్వాసులు , నకిలీ సంఘాలు,నకిలీ ప్రవక్తలు ....................నేనే క్రీస్తుని అని చెప్పుకొనే స్థాయిలో నకిలీలు సమాజములో బయలుదేరినారు . కాని నిజమునకు మరియు నకిలికి చాలా వ్యత్యాసము వుంటుంది . పరిశుద్ధ గ్రంధముములోని నిజముగా అని చెప్పబడిన కొన్ని మనము గమనిద్దాం.**

- **యేసుక్రీస్తు నిజమైన స్నేహితుడు :**

  సామెతలు 17: 17 - **నిజమైన స్నేహితుడు** విడువక ప్రేమించును.

  **స్నేహితుని కొరకు ప్రాణం పెట్టువాని కంటే ఎక్కువైన ప్రేమ కలవాడెవడు (యోహాను 15:13) అని వాక్యము సెలవిస్తుంది .మనకొరకు ప్రాణం పెట్టింది యేసు క్రీస్తు మాత్రమే.ఒక్క మాటలో చెప్పాలంటే యేసు క్రీస్తు కంటే నిజమైన స్నేహితుడు ఇంక ఎవరూ వుండరు .**

- **యేసుక్రీస్తు నిజమైన ప్రవక్త :**

  John(యోహాను సువార్త) 7:40 - జనసమూహములో కొందరు ఈ మాటలు విని నిజముగా **ఈయన ఆ ప్రవక్తయే అనిరి;**

  John(యోహాను సువార్త) 6:14 - ఆ మనుష్యులు యేసు చేసిన సూచక క్రియను చూచి **నిజముగా ఈ లోకమునకు రాబోవు ప్రవక్త ఈయనే** అని చెప్పుకొనిరి.




- **యేసుక్రీస్తు నిజముగా లోకరక్షకుడు :**

  John(యోహాను సువార్త) 4:42- మామట్టుకు మేము విని, **యీయన నిజముగా లోకరక్షకుడని తెలిసికొని నమ్ముచున్నామనిరి.**

- **యేసుక్రీస్తు నిజముగా నీతిమంతుడు :**

  Luke(లూకా సువార్త) 23:47 - శతాధిపతి జరిగినది చూచి **ఈ మనుష్యుడు నిజముగా నీతిమంతుడై యుండెనని** చెప్పి దేవుని మహిమపరచెను.

- **యేసుక్రీస్తు నిజమైన వెలుగు :**

  John(యోహాను సువార్త) 1:9 - **నిజమైన వెలుగు ఉండెను;** అది లోకములోనికి వచ్చుచు ప్రతి మనుష్యుని వెలిగించుచున్నది.

- **యేసుక్రీస్తు నిజమైన ద్రాక్షవల్లి :**

  John(యోహాను సువార్త) 15:1 - **నేను నిజమైన ద్రాక్షావల్లిని,** నా తండ్రి వ్యవసాయకుడు.

- **యేసుక్రీస్తు నిజమైన ఆహారము, నిజమైన పానీయము :**

  యోహాను సువార్త 6:55 - నా శరీరము **నిజమైన ఆహారమును** నా రక్తము **నిజమైన పానమునై** యున్నది.

- **యేసుక్రీస్తు నిజముగా దేవుని కుమారుడు :**

  మార్కు 15: 39 - ఆయన కెదురుగా నిలిచియున్న శతాధిపతి ఆయన ఈలాగు ప్రాణము విడుచుట చూచి--**నిజముగా ఈ మనుష్యుడు దేవుని కుమారుడే అని చెప్పెను.**

- **యేసుక్రీస్తు నిజమైన దేవుడు :**

  1 John(మొదటి యోహాను) 5:20 - మనము దేవుని కుమారుడైన యేసుక్రీస్తునందున్న వారమై సత్యవంతుని యందున్నాము. **ఆయనే నిజమైన దేవుడును** నిత్యజీవమునైయున్నాడు.

- **పై సత్యాలను నిజముగా గ్రహించాలి :**

  అపో " కా : 10:34 - దేవుడు పక్షపాతి కాడని **నిజముగా గ్రహించి** యున్నాను.

  **దేవుడు పక్షపాతి కాడని నీవు నిజముగా గ్రహించాలి .అనేక మంది వారు అనుకున్నది జరగక పోతే దేవునిని నిందిస్తారు . వారు అడిగినది దేవునికి యోగ్యమో కాదో కూడా ఆలోచించరు.**




## ఆయన పిల్లలుగా మనము ఎలా ఉండాలి ?

- **యేసుక్రీస్తుకు నిజముగా మొఱ్ఱపెట్టాలి :**

కీర్తన 145 : 18 - తనకు మొఱ్ఱపెట్టువారి కందరికి తనకు **నిజముగా మొఱ్ఱపెట్టువారి** కందరికి యెహోవా సమీపముగా ఉన్నాడు.

**నిజముగా మొఱ్ఱపెట్టువారికి ఆయన సమీపముగా వున్నాడు అని లేఖనాలు సెలవిస్తున్నాయి. మనము సుంకరి మొరపెట్టిన రీతిని జ్ఞాపకము చేసుకోవాలి .**

- **నిజమైన ఇశ్రాయేలీయుడు( ప్రార్ధనలో పోరాడువాడు) గా సాక్ష్యము పొందాలి :**

John(యోహాను సువార్త) 1:47- యేసు నతనయేలు తన యొద్దకు వచ్చుట చూచి ఇదిగో యితడు **నిజముగా ఇశ్రాయేలీయుడు,** ఇతనియందు ఏ కపటమును లేదని అతనిగూర్చి చెప్పెను.

- **నిజముగా యథార్థపరుడిగా సాక్ష్యము పొందాలి :**

Samuel(మొదటి సమూయేలు) 29:6 - కాబట్టి ఆకీషు దావీదును పిలిచి-యెహోవా జీవము తోడు **నీవు నిజముగా యథార్థపరుడవై యున్నావు**; దండులో నీవు నాతోకూడ సంచరించుట నా దృష్టికి అనుకూలమే; నీవు నాయొద్దకు వచ్చిన దినము నుండి నేటివరకు నీయందు ఏ దోషమును నాకు కనబడలేదుగాని సర్దారులు నీయందు ఇష్టములేక యున్నారు.

- **నిజమైన శిష్యులుగా సాక్ష్యము పొందాలి :**

యోహాను 8 : 31 - నా వాక్యమందు నిలిచినవారైతే **నిజముగా నాకు శిష్యులై** యుండి సత్యమును గ్రహించెదరు;

**యేసు క్రీస్తు వారిని మొదట్లో చాల మంది వెంబడించినారు కాని వారు అయన వాక్యము మీద నిలిచిన వారు కాదు కనుక వెనుక తిరిగి వెళ్ళిపోయారు .చివరకు 12 మంది మాత్రమే మిగిలినారు .నీవు యేసు క్రీస్తు శిష్యుడు అవ్వాలంటే వాక్యమందు నిలిచి సత్యమును గ్రహించాలి .**

- **నిజమైన సేవకుడిగా సాక్ష్యము పొందాలి :**

కీర్తన 116: 16 - యెహోవా, నేను **నిజముగా నీ సేవకుడను**, నీ సేవకుడను నీ సేవకురాలి కుమారుడనైయున్నాను .

**ఈ లోకములో అనేక మంది సేవకులు అనిచెప్పుకొని దేవుని నామమునకు అవమానము తెస్తున్నారు.మనము నిజముగా ఆయన సేవకులమో కాదో మనల్ని మనము పరిశీలించుకోవాలి .**




- **నిజమైన కుమారుడిగా సాక్ష్యము పొందాలి :**

  1 Timothy(మొదటి తిమోతికి) 1:2 - విశ్వాసమును బట్టి నా **నిజమైన కుమారుడగు** తిమోతికి శుభమని చెప్పి వ్రాయునది. తండ్రియైన దేవునినుండియు మన ప్రభువైన క్రీస్తుయేసు నుండియు కృపయు కనికరమును సమాధానమును నీకు కలుగును గాక.

  Titus(తీతుకు) 1:3 - నా **నిజమైన కుమారుడగు** తీతుకు శుభమని చెప్పి వ్రాయునది. ఆ నిత్యజీవమును అబద్ధమాడనేరని దేవుడు అనాదికాలమందే వాగ్దానము చేసెను గాని యిప్పుడు మన రక్షకుడైన దేవుని ఆజ్ఞ ప్రకారము నాకు అప్పగింపబడిన సువార్త ప్రకటన వలన తన వాక్యమును యుక్తకాలములయందు బయలుపరచెను

- **నిజమైన సహకారిగా సాక్ష్యము పొందాలి :**

  Philippians(ఫిలిప్పీయులకు) 4:3 - అవును, **నిజమైన సహకారీ** ఆ స్త్రీలు క్లెమెంతుతోను నాయితర సహకారులతోను సువార్త పనిలో నాతో కూడ ప్రయాస పడినవారు గనుక వారికి సహాయము చేయుమని నిన్ను వేడుకొనుచున్నాను. ఆ సహకారుల పేరులు జీవగ్రంథమందు వ్రాయబడియున్నవి.

యేసు క్రీస్తు నిజముగా దేవుని కుమారుడని ఒప్పుకోవాలి . యేసు క్రీస్తు మన పాపముల కొరకు పంపబడ్డ తండ్రి అయిన దేవుని కుమారుడు.

యేసుక్రీస్తు పరలోకమునుండి దిగివచ్చిన నిజమైన దేవుని కుమారుని మనము నమ్మాలి. ఎందుకంటే సర్వలోకమును పాపము నుండి విడిపించుట కొరకు ఆయన తన ప్రాణము పెట్టుట ద్వారా నిజమైన స్నేహితుడయ్యాడు . అంత మాత్రమే కాకుండా నిజమైన ఆహారము, నిజమైన పానీయమైన అయన పరిశుద్ధ శరీర రక్తములలో పాలు పొందే గొప్ప ధన్యతను మనకిచ్చారు. ఈ సత్యాన్ని మనము నిజముగా గ్రహించి అయన పాదాల చెంతకు చేరి మన పాపముల నిమిత్తము నిజముగా మొరపెట్టి అనుభవములోనికి వస్తే మనము యేసయ్యకు నిజమైన శిష్యులు అవుతాము. మరియు నిజమైన సేవకులము అవుతాము. ఆ విధముగా నిజముగా దీవించబడిన వారముగా లోకమనకు సాక్షులము అవుతాము. ఈ అనుభవాలు పరిశుద్ధాత్మ దేవుడు మనకందరికి అనుగ్రహించును గాక........ ఆమేన్.